# March 8, 2010 -నూరవ అంతర్జాతీయ మహిళా దినోత్సవం

**1910** లో కోపెన్ హగెన్ (డెన్మార్క్) లో జరిగిన అంతర్జాతీయ సోషలిస్ట్ మహిళా సదస్సుకు 17 దేశాలనుండి ప్రతినిధులు హాజరయ్యారు. మహిళలు తమ డిమాండ్లను ప్రచారం చేసేందుకు ప్రపంచ వ్యాపితంగా ప్రతి సంవత్సరం మహిళా దినోత్సవం జరపాలని ఈ సదస్సు తీర్మానించింది. ఈ విధంగా శ్రామిక మహిళల ఉద్యమాలనుండి అంతర్జాతీయ మహిళా దినోత్సవం వందేళ్ళ క్రితమే ఆవిర్భవించింది. 1910 నాటితో పోలిస్తే నేడు అన్ని దేశాలలో మహిళల పరిస్థితి చాలా మెరుగయ్యింది. అయినప్పటికి, సాధించాల్సింది చాలా ఉంది. ఈ సందర్భంగా, అన్ని రంగాలకు సంబంధించిన శ్రామిక మహిళలు చేస్తున్న ఈ క్రింది డిమాండ్లను బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయీస్ యూనియన్ పూర్తిగా సమర్థిస్తూ, ఈ డిమాండ్ల కోసమై జరిగే పోరాటంలో పాల్గొంటున్నది.

- పెంచిన ధరలను తగ్గించాలి.
- మహిళలు అత్యధికంగా పని చేస్తున్న అసంఘటిత రంగంలో ప్రావిడెంట్ ఫండ్, పెన్షన్, వైద్య సౌకర్యాలు తదితర సాంఘిక భద్రతా సౌకర్యాలు అమలు చెయ్యాలి.
- అంగన్వాడి, మధ్యాహ్న భోజన పథకం, సర్వశిక్షా అభియాన్ తదితర ప్రభుత్వ పథకాల అమలులో పనిచేస్తున్న మహిళలకు న్యాయమైన వేతనాలు ఇవ్వాలి. పని పరిస్థితులు మెరుగు పరచాలి.
- పార్లమెంటు, అసెంబ్లీలలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కు వెంటనే చట్టం చెయ్యాలి.
- స్త్రీ పురుషుల మధ్య ఎటువంటి వివక్ష లేకుండా సమాన పనికి సమాన వేతనం విధానాన్ని అన్ని రంగాలలో సక్రమంగా అమలు జరపాలి.

- ఎనిమిది గంటల పని దినాన్ని అన్ని రంగాలలో తప్పనిసరిగా అమలు చెయ్యాలి.
- అసంఘటిత రంగ కార్మికులు, వ్యవసాయ కార్మికులు, ఇంటి పనిమనుషులు తదితర అన్ని రంగాల మహిళా కార్మికులకు మెటర్నిటీ బెనిఫిట్స్ అమలు చెయ్యాలి.
- మహిళలు తగు సంఖ్యలో ఉన్న అన్ని ఆఫీసులలో మహిళలకు రెస్ట్ రూం ఏర్పాటు చెయ్యాలి.
- పని ప్రదేశాలలో లైంగిక వేధింపులను నిషేధించే చట్టం అమలు చెయ్యాలి.
- మహిళా ఉద్యోగులకు సాధ్యమైనంత వరకు రాత్రిపూట డ్యూటీలను నిషేధించాలి. తప్పనిసరి అయిన సందర్భాలలో, యూనియన్లతో చర్చించి, తగు రక్షణలు సౌకర్యాలతో అమలు చెయ్యాలి. ట్రాన్స్ పోర్ట్ సౌకర్యం ఏర్పాటు చెయ్యాలి.
- ప్రభుత్వ రంగ సంస్థల డిస్ఇన్వెస్ట్మెంటు, ఉద్యోగాలు తగ్గించే విధానాలను విరమించాలి.
- పని ప్రదేశాలలో క్రెచ్ సౌకర్యాలు ఏర్పాటు చెయ్యాలి.

మెటర్నిటీ లీవును 135 రోజుల నుండి 180 రోజులకు పెంచుతూ కేంద్ర ప్రభుత్వం తమ ఉద్యోగులకు ఇచ్చిన ఆర్డర్ ను బిఎస్ఎన్ఎల్ లో కూడా అమలు చెయ్యాలని బిఎస్ఎన్ఎల్ మేనేజ్మెంటును బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయీస్ యూనియన్ డిమాండ్ చేసింది. మొదట, బిఎస్ఎన్ఎల్ మేనేజ్మెంటు ఇందుకు అంగీకరించలేదు. ఆ తరువాత, బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయీస్ యూనియన్ ఈ సమస్యను రాజ్యసభ సభ్యురాలు, సిపిఐ (ఎం) పోలిట్ బ్యూరో సభ్యురాలు అయిన శ్రీమతి బృందా కారత్ దృష్టికి తేగా, ఆమె పార్లమెంటులో ఈ సమస్యపై ప్రశ్నించారు. ప్రభుత్వం ఈ సమస్య పరిష్కారానికి అంగీకరించింది. మెటర్నిటీ లీవును 135 రోజుల నుండి 180 రోజులకు పెంచుతూ బిఎస్ఎన్ఎల్ మేనేజ్మెంటు 01-02-2010 న ఆర్డర్స్ జారీ చేసింది.

మహిళా ఉద్యోగులందరికీ శుభాకాంక్షలతో...

బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయీస్ యూనియన్

ఆంధ్ర ప్రదేశ్ సర్కిల్